భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు

- వైభవంగా ముగిసిన నవరాత్రి వేడుకలు
- ఘనంగా అమ్మవారి ఊరేగింపు, నిమజ్జనం
- శమీవృక్షానికి పూజలు చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటశ్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ : కౌకుంట్లలో అమ్మవారిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 24 : కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతోపాటు అన్ని గ్రామాల్లోని ప్రజలు దసరా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 9రోజులపాటు వివిధ రూపాల్లో 9 రోజులపాటు నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సోమవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని పురవీదుల్లో అమ్మవారిని ఘనంగా ఊరేగించి కృష్ణానదిలో అమ్మవారిని నిమజ్జనం చేశారు. అనంతరం సాయంకాలం స్వామి వారి పల్లకీసేవతో ప్రజలందరూ శమీవృక్షం వద్ద పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



అన్నాసాగర్‌లో శమీ వృక్షానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్‌లో..

భూత్పూర్, అక్టోబర్ 24 : దసరా పర్వదినం చెడుపై మంచికి సూచికంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం దసరా పండుగ పర్వదనాన్ని పురస్కరించుకొని అన్నాసాగర్‌లో గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే ఆల శమీవృక్షం వద్ద పూజ చేశారు. శమీ ఆకును అందరూ పంచుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ కేంద్రంలో చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మద్దిగట్ల గ్రామంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచులు పూజలను నిర్వహించారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

మూసాపేట(అడ్డాకుల)/దేవరకద్ర, అక్టోబర్ 24 : అడ్డాకుల మండల కేంద్రంతోపాటు, పెద్దమునగల్‌చేడ్, పోన్నకల్, కందూరు, శాఖాపూర్, చిన్నమునగల్‌చేడ్, కాటవరం, గుడిబండ, రాచాల తదితర గ్రామాల్లో విజయదశమి వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం అమ్మవారికి పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా భజనలు, సాంప్రదాయ నృత్యాలతో అమ్మవారిని ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శమీవృక్షం వద్ద పూజలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన రావణుడి ప్రతిమలకు విల్లుతో నిప్పు పెట్టారు. అనంతరం ఒకరికి మరోకరు శమీఆకుతో దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మూసాపేట మండలకేంద్రంతోపాటు నిజాలాపూర్, నందిపేట, వేముల, దాసరిపల్లి, జానంపేట, కొమిరెడ్డిపల్లి, సంకలమద్ది, చక్రాపూర్, తుంకినీపూర్, అచ్చాయిపల్లి, పోల్కంపల్లి, మహ్మద్‌హుస్సేన్‌పల్లి గ్రామాల్లో సోమవారం విజయ దశమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం దసర వేడుకలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సాయంత్రం సమయంలో ప్రజలు ప్రతి గ్రామంలో ర్యాలీగా గ్రామ పోలిమేరకు చేసుకొని శమీవృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, ఎంపీపీ కళావతి, ఎంపీపీ నాగార్జునరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట, అక్టోబర్ 24 : దసరా ఉత్సవాలను కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని ఆయుధ పూజ నిర్వహించి ర్యాలీగా వెళ్లి పాత జూనియర్ కళాశాల వద్ద శమీ చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం శమీ ఆకును ఒకరినొకరు పంచుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ జయమ్మ, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, కొండారెడ్డి, రాములు యాదవ్, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, మిసేక్, వహీద్, బాలనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

మూసాపేట : పెద్దమునగల్‌చేడ్‌లో శమీ పూజలో పాల్గొన్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

కొత్తకోట : శమీ వృక్షానికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని

దేవరకద్రలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

గ్రామాల్లో దుర్గాదేవి ఊరేగింపు

దేవరకద్ర, అక్టోబర్ 24 : మండల కేంద్రంతోపాటు మండలంలోని గోపన్‌పల్లి, చౌదర్‌పల్లి, లక్ష్మీపల్లి, వెంకటయ్యపల్లి, చిన్నరాజమూర్, నాగరం తదితర గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారికి భక్తులు 9 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా ఆలంకరించిన ట్రాక్టర్‌లో దుర్గాదేవి అమ్మవారిని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.

దేవరకద్రలో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

మదనాపురంలో..

మదనాపురం, అక్టోబర్ 24 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మదనాపురం మండల కేంద్రంలో అమ్మవారికి వసంతోత్సవ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య కులస్తులు ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మవారి శాల, చిన్నమ్మవారి శాలలో వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లను గ్రామంలో ఊరేగించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో అర్చకులు వేద మంత్రోచ్చరణలతో అమ్మవారికి జలాభిషేకం, అష్టోత్తర పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గోపి స్వామి, రామబ్రహ్మం, సాయిమిత్ర, పవన్‌కుమార్ శర్మ, శ్రీధర్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్లు పాండురంగయ్య, జ్ఞానేశ్వర్, సర్పంచ్ రాంనారాయణ, వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు సరళాదేవి, శ్యామలమ్మ పాల్గొన్నారు.

మదనాపురంలో అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు

జాతీయస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 24 : రాజస్థాన్ రాష్ట్రంలో వచ్చే నెల 15 నుంచి 22వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి ఆర్చరీ టోర్నీకి జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయ విద్యార్థి విష్ణువర్ధన్ ఎంపికైనట్లు జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి రాంచందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి టోర్నీకి జిల్లా విద్యార్థి ఎంపికావడంపై కార్యదర్శి రాంచందర్, కోచ్ జ్ఞానేశ్వర్ అభినందించారు. టోర్నీలో ప్రతిభ చాటి పతకాలు సాధించాలని ఆకాక్షించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విష్ణువర్ధన్

27న ఆర్చరీ, యోగా జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 24 : స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉమ్మడి జిల్లా బాల, బాలికల అండర్-14, 17 ఆర్చరీ, యోగా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు బోనఫైడ్, ఆధార్ జిరాక్స్‌లతో ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో రిపోర్టు చేయాలని కోరారు. యోగా క్రీడాకారులు 9440292044, ఆర్చరీ క్రీడాకారులు 9010804720 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పండుగలు ఐక్యతకు ప్రతీకలు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 24 : పండుగలు ఐక్యతకు ప్రతీకలని ఎదిర మజీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్‌హకీం అన్నారు. సోమవారం ఎదిర 4వ వార్డులో దసర పండుగను పురస్కరించుకొని మజీద్ కమిటీ ఆధ్వర్యంలో స్వాగత వేదిక ఏర్పాటు చేసి హిందూ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సోదరభావాన్ని చాటుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ అజీజుల్లా, కౌన్సిలర్ యాదమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

హిందువులకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లిం